# ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (ఏపీ సిఆర్డీఏ)

**కమిషనర్ కార్యాలయము**
5వ ఫ్లోర్, రాయపూడి పోస్ట్, తుళ్లూరు మండలం
అమరావతి – 522237

**ప్రచురణార్థము**
**తేదీ:** 22.01.2026

రాజధానిలో మొదలుకానున్న "**పంజాబ్ నేషనల్ బ్యాంక్**" కార్యకలాపాలు..పూర్తైన అగ్రిమెంట్

ప్రజారాజధాని అమరావతిలోని ఉద్దండరాయునిపాలెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్(PNB)..తమ పరిపాలనా కార్యాలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైంది.

కార్యాలయ ఏర్పాటు కార్యాచరణలో భాగంగా. PNB, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ(APCRDA) మధ్య గురువారం 22.01.2026 ఒప్పందం కుదిరింది. కాగా PNB పరిపాలన కార్యాలయ ఏర్పాటుకు APCRDA, ఉద్దండరాయునిపాలెంలో 0.4 ఎకరాల స్థలం కేటాయించింది.

ఈ మేరకు ఒప్పంద పత్రాలను APCRDA జాయింట్ డైరెక్టర్(ఎస్టేట్స్) వి. డేవిడ్ రాజు గారు, PNB సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్, చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, నరసింహారెడ్డి గారికి అందజేశారు. అమరావతిలో PNB సుమారు 15 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనున్నట్లు పంకజ్ కుమార్ వివరాలు వెల్లడించారు. పరిపాలన కార్యాలయ ఏర్పాటు ద్వారా బ్యాంకింగ్ సేవలు మెరుగుపడటమే కాక, రాజధాని ప్రాంత అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. లీజు అగ్రిమెంట్ పూర్తి కావడంతో రాజధాని అమరావతిలో PNB కార్యకలాపాల విస్తరణకు కీలకమైన ముందడుగు పడింది.

**కమిషనర్ కార్యాలయం,**
**ఏపీ సిఆర్డీఏ**

సాక్షి

# ఒప్పంద పత్రాల అందజేత

**తాడికొండ:** రాజధాని అమరావతిలోని ఉద్దండరాయునిపాలెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ తమ పరిపాలనా కార్యాలయాన్ని నిర్మించేందుకు సిద్ధమైంది. కార్యాలయ ఏర్పాటు కార్యాచరణలో భాగంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ మధ్య గురువారం ఒప్పందం కుదిరింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ పరిపాలన కార్యాలయ ఏర్పాటుకు ఏపీసీఆర్డీఏ ఉద్దండరాయుని పాలెంలో 0.4 ఎకరాల స్థలం కేటాయించింది. ఈ మేరకు ఒప్పంద పత్రాలను ఏపీ సీఆర్డీఏ జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్‌రాజు పంజాబ్ నేషనల్ బ్యాంక్ సర్కిల్ హెడ్ పంకజ్ కుమార్, చీఫ్ మేనేజర్లు శ్రీకాంత్, నరసింహారెడ్డిలకు అందజేశారు.

23/01/2026 | Mangalagiri | Page : 9
Source : https://epaper.sakshi.com/

# Andhra Pradesh Capital Region Development Authority (APCRDA)

**Office of the Commissioner**
5th Floor, Rayapudi Post, Thullur Mandal,
Amaravati – 52223

## Press Release

**Date**: 22.01.2026

**Punjab National Bank to establish Administrative Office in Amaravati**; Lease Agreement registered

Punjab National Bank (PNB) is set to establish its Administrative Office in the Capital City of Amaravati. In this regard, a lease agreement was entered into between Punjab National Bank and the Andhra Pradesh Capital Region Development Authority (APCRDA) and was formally registered on 22 January 2026.

As part of the project, Punjab National Bank will invest approximately ₹15 crore towards the construction of the administrative office buildings, demonstrating the Bank’s strong commitment to the development of Amaravati and the strengthening of banking infrastructure in the Capital Region.

On the occasion, PNB Circle Head Mr. Pankaj Kumar, Chief Managers Mr. Srikanth and Mr. Narasimha Reddy, along with APCRDA Joint Director, Amaravati, Mr. V. David Raju, expressed their happiness over the successful completion of the lease agreement.

They stated that the establishment of the PNB Administrative Office in Amaravati would enhance administrative efficiency, improve banking services, and contribute significantly to the overall development of the Capital Region. With the registration of this agreement, an important step has been taken towards the expansion of institutional and financial activities in the Capital City.

**Commissioner’s Office,**
**APCRDA.**